నమస్తే తెలంగాణ హైదరాబాద్, శనివారం 19 జూలై 2025

# 97.11% సీఎస్ఈ సీట్లు భర్తీ

## ఎప్‌సెట్ మొదటి విడత సీట్ల కేటాయింపు

హైదరాబాద్, జూలై 18 (నమస్తే తెలంగాణ) : బీటెక్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ కోర్సు(సీఎస్ఈ) ప్రభ ఏమాత్రం తగ్గ లేదు. ఈ సారి కూడా విద్యార్థులు సీఎస్ఈ కోర్సుకే జై కొట్టారు. ఎప్‌సెట్ మొదటి విడత కౌన్సెలింగ్‌లో సీఎస్ఈ తత్సమాన కోర్సుల్లో 97.11% సీట్లు భర్తీ అయ్యాయి. ఎప్‌సెట్ మొదటి విడత సీట్లను శుక్రవారం కేటాయించారు. సీఎస్ఈ అనుబంధ బ్రాంచీల్లో 58,742 సీట్లుంటే, 57,042 సీట్లు భర్తీ అయ్యాయి. కేవలం 1,700 సీట్లు మాత్రమే మిగిలాయి. ఎప్‌సెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు 95,256 మంది హాజరుకాగా, వీరిలో 94,354 మంది వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. మొత్తం అన్ని బ్రాంచీలు కలిపితే 83,054 సీట్లకు మొదటి విడతలో 77,561(92.89%) సీట్లు నిండాయి. కౌన్సెలింగ్‌కు హాజరైన వారిలో 16,793 మంది సీట్లను దక్కించుకోలేకపోయారు. పైగా 5,493 సీట్లు ఖాళీగా ఉండటం గమనార్హం. సీట్లు పొందిన వారు 22లోపు ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్ట్‌చేయాలి. రెండో విడత కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత 31 నుంచి ఆగస్టు 2 వరకు కాలేజీల్లో ప్రత్యక్షంగా రిపోర్ట్‌చేయాల్సి ఉంటుంది. రిపోర్ట్‌చేయకపోతే సీటును కోల్పోతారు.

# ఎప్‌సెట్‌లో 77,561 మందికి సీట్ల కేటాయింపు

## ఇంజినీరింగ్‌లో మిగిలిన సీట్లు 5,493

## 82 కాలేజీల్లో వంద శాతం సీట్ల భర్తీ

- సీట్లు రాని అభ్యర్థులు 16,793 మంది
- సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు 22
- సీఎస్‌ఈ, ఐటీ కోర్సులకే డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎప్‌సెట్ (ఎంసెట్) మొదటివిడత కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా శుక్రవారం సాంకేతిక విద్యాశాఖ సీట్లు కేటాయించింది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 95,256 మంది అభ్యర్థులు ఎప్‌సెట్ ఇంజినీరింగ్ ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్‌లో ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యారని తెలిపారు. వారిలో 94,354 మంది అభ్యర్థులు 59,31,279 వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని వివరించారు. రాష్ట్రంలో 172 ఇంజినీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 83,054 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఎప్‌సెట్ మొదటి విడత కౌన్సెలింగ్‌లో 77,561 (93.3 శాతం) మంది అభ్యర్థులకు సీట్లు కేటాయించామని తెలిపారు. ఇంకా 5,493 (6.7 శాతం) సీట్లు మిగిలాయని పేర్కొన్నారు. సరిపోయినన్ని వెబ్‌ఆప్షన్లను నమోదు చేయకపోవడం, ఇతర కారణాల వల్ల 16,793 మందికి సీట్లు కేటాయించలేదని వివరించారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈడబ్ల్యూఎస్) కోటా కింద 6,083 మందికి సీట్లు కేటాయించామని తెలిపారు. ఆరు యూనివర్సిటీ, 76 ప్రయివేటు కాలేజీలు కలిపి మొత్తం 82 ఇంజినీరింగ్ కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయని పేర్కొన్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు అలాట్‌మెంట్ ఆర్డర్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. వెబ్‌సైట్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా వివరాలను నమోదు చేసేందుకు ఈనెల 22 వరకు గడువుందని తెలిపారు. ఆన్‌లైన్‌లో ట్యూషన్ ఫీజు చెల్లించాలని కోరారు. సెల్ఫ్ రిపోర్టింగ్ చేయకుంటే సీటు రద్దవుతుందని స్పష్టం చేశారు. ఎప్‌సెట్ తుదివిడతలో సీట్లు కేటాయించిన తర్వాత కాలేజీల్లో రిపోర్టు చేయాలని సూచించారు. ఈనెల 31 నుంచి వచ్చేనెల రెండో తేదీ వరకు జిరాక్స్ ప్రతులను, ఒరిజినల్ టీసీని అందజేయాలని కోరారు. రిపోర్టు చేయకుంటే సీటు కోల్పోతారని వివరించారు. సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి ట్యూషన్ ఫీజు చెల్లిస్తేనే ఎప్‌సెట్ రెండో విడత కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశముంటుందని తెలిపారు. వారే వెబ్‌ఆప్షన్లను నమోదు చేయొచ్చని సూచించారు. రెండో విడతలో సీట్లు పొంది కాలేజీల్లో రిపోర్టు చేయకుంటే తుది విడత కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అనుమతి ఉండబోదని వివరించారు. ఇతర వివరాల కోసం https://tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. అయితే మాక్ కౌన్సెలింగ్ సీట్లు పొందిన వారిలో ఇప్పుడు ఎప్‌సెట్ మొదటి విడత కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపులో కాలేజీ, బ్రాంచీ మారిన వారు 36,544 మంది ఉన్నారని వివరించారు.

### సీఎస్‌ఈ, ఐటీ కోర్సులకు భారీ డిమాండ్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ విద్యలో 47 కోర్సులున్నాయి. 23 కోర్సుల్లో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయి. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్‌ఈ), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) అనుబంధ కోర్సులకు భారీగా డిమాండ్ ఉన్నది. ఆ కోర్సుల్లో చేరేందుకు ఎక్కువ మంది అభ్యర్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. సీఎస్‌ఈ, ఐటీ అనుబంధ కోర్సుల్లో 58,743 సీట్లుంటే, 57,042 (97.11 శాతం) మందికి సీట్లు కేటాయించారు. ఇంకా 1,700 (2.89 శాతం) సీట్లు మిగిలాయి. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ అనుబంధ కోర్సుల్లో 16,112 సీట్లుంటే 14,054 (87.23 శాతం) మందికి సీట్లు కేటాయించారు. 2,058 (12.77 శాతం) సీట్లు మిగిలిపోయాయి.

### సివిల్, మెకానికల్ అనుబంధ కోర్సులకు ఆదరణ

సివిల్, మెకానికల్ అనుబంధ కోర్సులకు ఆదరణ పెరిగింది. మెటలర్జికల్ ఇంజినీరింగ్, బీటెక్ మెకానికల్ విత్ ఎంటెక్ మాన్యుఫ్యాక్చరింగ్ సిస్టమ్స్, బీటెక్ మెకానికల్ విత్ ఎంటెక్ థర్మల్ ఇంజినీరింగ్, ఏరోనాటికల్ ఇంజినీరింగ్, మెకానికల్ (మెకట్రానిక్స్) ఇంజినీరింగ్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్, మెటలర్జీ అండ్ మెటీరియల్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ఎప్‌సెట్ మొదటి విడత కౌన్సెలింగ్‌లోనే వంద శాతం సీట్లు భర్తీ కావడం విశేషం. సివిల్ ఇంజినీరింగ్‌లో 81.64 శాతం, మెకానికల్ ఇంజినీరింగ్‌లో 74.33 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. సివిల్, మెకానికల్ ఇంజినీరింగ్ అనుబంధ కోర్సుల్లో 7,100 సీట్లుంటే, 5,632 (79.32 శాతం) మందికి సీట్లు కేటాయించారు. 1,468 (20.68 శాతం) సీట్లు మిగిలాయి. ఇతర ఇంజినీరింగ్ కోర్సులోట్ల 1,100 సీట్లుంటే, 833 (75.73 శాతం) మందికి సీట్లు కేటాయించారు. ఇంకా 267 (24.27 శాతం) సీట్లు మిగిలాయి.

### ఎప్‌సెట్ ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు

| ప్రోగ్రాం | విద్యాసంస్థ | సంఖ్య | సీట్ల సంఖ్య | కేటాయింపు | శాతం | ఖాళీ సీట్లు |
|---|---|---|---|---|---|---|
| ఇంజినీరింగ్ | ప్రభుత్వ కాలేజీలు | 1 | 195 | 94 | 48.2 | 101 |
| | యూనివర్సిటీ | 20 | 6,108 | 5,151 | 84.3 | 957 |
| | ప్రయివేటు వర్సిటీ | 2 | 1,367 | 1.357 | 99.2 | 10 |
| | ప్రయివేటు కాలేజీలు | 149 | 75,384 | 70,959 | 94.1 | 4,425 |
| మొత్తం | | 172 | 83,054 | 77,561 | 93.3 | 5,493 |

### కేటగిరీల వారీగా ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు

| కేటగిరీ | అబ్బాయిలు | అమ్మాయిలు | మొత్తం |
|---|---|---|---|
| 1. ఓసీ | 8,020 | 7,450 | 15,470 |
| 2. బీసీ-ఏ | 3,096 | 2,768 | 5,864 |
| 3. బీసీ-బీ | 8,301 | 7,596 | 15,897 |
| 4. బీసీ-సీ | 226 | 140 | 366 |
| 5. బీసీ-డీ | 7,002 | 6,476 | 13,478 |
| 6. బీసీ-ఈ | 3,811 | 1,671 | 5,482 |
| 7. ఎస్సీ-1 | 250 | 144 | 394 |
| 8. ఎస్సీ-2 | 4,035 | 3,807 | 7,842 |
| 9. ఎస్సీ-3 | 2,482 | 2,365 | 4,847 |
| 10. ఎస్టీ | 4,701 | 3,220 | 7,921 |
| మొత్తం | 41,924 | 35,637 | 77,561 |
| | (54.1 శాతం) | (45.9 శాతం) | |

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
19.07.2025
www.v6velugu.com

# బీటెక్ సీట్లు ఫస్ట్ ఫేజ్‌లోనే 93% భర్తీ

## రాష్ట్రవ్యాప్తంగా 77,561 మందికి అలాట్‌మెంట్

- అత్యధికంగా సీఎస్ఈలో 57,042 సీట్లు నిండినయ్
- 82 కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ
- విద్యార్థులు కాలేజీల్లో రిపోర్ట్ చేసేందుకు ఈ నెల 22 వరకు చాన్స్

**ఇంజనీరింగ్ సీట్ల వివరాలివీ...**

| సంస్థ | కాలేజీలు | సీట్లు | భర్తీ | ఖాళీ | భర్తీ శాతం |
|---|---|---|---|---|---|
| గవర్నమెంట్ కాలేజీలు | 01 (కోస్గి) | 195 | 94 | 101 | 48.2 |
| ప్రభుత్వ వర్సిటీలు | 20 | 6,108 | 5,151 | 957 | 84.3 |
| ప్రైవేటు వర్సిటీలు | 2 | 1,367 | 1,357 | 10 | 99.2 |
| ప్రైవేటు కాలేజీలు | 149 | 75,384 | 70,959 | 4,425 | 94.1 |
| మొత్తం | 172 | 83,054 | 77,561 | 5,493 | 93.3 |

హైదరాబాద్, వెలుగు: రాష్ట్రంలో బీటెక్ ఫస్ట్ ఫేజ్ సీట్ల అలాట్ మెంట్ ప్రక్రియ పూర్తయింది. టీజీ ఎప్ సెట్ తొలి విడత సీట్ల కేటాయింపులోనే 93.3 శాతం భర్తీ అయ్యాయి. ఈ వివరాలను శుక్రవారం టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 172 ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా, వాటిలో 83,054 కన్వీనర్ కోటా సీట్లు ఉన్నాయి. 95,256 మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరుకాగా, వారిలో 94,354 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వాళ్లంతా 59,31,279 వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకు శుక్రవారం సీట్ల కేటాయింపు పూర్తి చేశారు. మొత్తం 83,054 సీట్లకు గాను 77,561 మందికి సీట్లు అలాట్ చేశారు. వీరిలో 6,083 మందికి ఈడబ్ల్యూఎస్ కోటాలో సీట్లు కేటాయించారు. మరో 5,493 సీట్లు ఖాళీగా ఉన్నాయి. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన 16,793 మందికి సీట్లు కేటాయించలేదు. మొత్తం 82 కాలేజీల్లో వందశాతం సీట్లు నిండగా.. వాటిల్లో ఆరు గవర్నమెంట్ కాలేజీలు ఉన్నాయి. సీట్లు వచ్చిన విద్యార్థులు ఈ నెల 22లోగా tgeapcet.nic.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని అధికారులు సూచించారు. కాగా, ఎన్సీసీ, స్పోర్ట్స్ కోటా సీట్లను తర్వాత కేటాయించనున్నారు.

**సీఎస్ఈకి ఫుల్ డిమాండ్..**

సీఎస్ఈ, దాని అనుబంధ బ్రాంచ్‌లకు ఫుల్ డిమాండ్ నెలకొన్నది. ఆయా కోర్సుల్లో 58,742 సీట్లు ఉండగా.. 57,042 సీట్లు అలాట్ అయ్యాయి. కేవలం 1,700 సీట్లు మాత్రమే మిగిలాయి. మొత్తం 17 బ్రాంచులకు గాను ఆరు బ్రాంచుల్లో వందశాతం సీట్లు నిండాయి. రెండు, మూడు బ్రాంచులు మినహా మిగిలిన అన్నీ కూడా 90 శాతానికి పైగా సీట్లు నిండాయి. ట్రిపుల్ ఈ, దాని అనుబంధ బ్రాంచుల్లో 16,112 సీట్లు ఉంటే 14,054 (87.23%) సీట్లు నిండాయి. సివిల్, మెకానికల్ తదితర బ్రాంచుల్లో 7,100 సీట్లు ఉంటే 5,632 (79.32%) నిండాయి. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1,100 సీట్లుంటే 833 విద్యార్థులకు కేటాయించారు.

**మాక్ అలాట్మెంట్ సక్సెస్..**

రాష్ట్రంలో తొలిసారిగా మాక్ సీట్ల అలాట్మెంట్ విధానం తీసుకొచ్చారు. ఈ నెల 12న 77,154 మందికి సీట్లు కేటాయించారు. ఆ తర్వాత రెండ్రోజుల పాటు వెబ్ ఆప్షన్ల మార్పునకు చాన్స్ ఇవ్వగా.. 44,553 మంది ఆప్షన్లు మార్చుకున్నారు. దీంతో 36,544 మందికి మాక్ అలకేషన్‌లో వచ్చిన కాలేజీలు, బ్రాంచులు మారాయి. ఇది విద్యార్థులకు ఉపయోగకరంగా మారింది.

శనివారం । 19 । జూలై । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ఇంజనీరింగ్‌లో 77,561 సీట్ల భర్తీ

## 82 కాలేజీల్లో వంద శాతం సీట్ల కేటాయింపు

- ఇంకా మిగిలిపోయిన సీట్లు 5,493
- ఆప్షన్లు ఇచ్చినా సీట్లు రానివారు 16,793 మంది
- సీట్ల కేటాయింపు..తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ ప్రకారం

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ తొలివిడత కౌన్సెలింగ్‌లో 77,561 సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 5,493 సీట్లు మిగిలిపోయాయి. 82 కాలేజీల్లో వంద శాతం సీట్లు నిండాయి. 6,083 మందికి ఈడబ్ల్యూఎస్ కోటా కింద సీట్లు వచ్చాయి. తక్కువ ఆప్షన్లు ఇవ్వడం వల్ల 16,793 మంది సీట్లు పొందలేకపోయారు. ఈఏపీసెట్ మొదటి విడత సీట్ల కేటాయింపు శుక్రవారం చేపట్టారు. ఆ వివరాలను సాంకేతిక విద్య విభాగం వెల్లడించింది. రాష్ట్రంలో 172 కాలేజీల్లో 83,054 ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయి. వీటి కోసం 94,354 మంది విద్యార్థులు 59,31,279 ఆప్షన్లు ఇచ్చారు. ఈసారి కొత్తగా మాక్ సీట్ల కేటాయింపు చేపట్టారు. దీని తర్వాత విద్యార్థులు ఆప్షన్లు మార్చుకున్నారు. మాక్‌తో పోలిస్తే 36,544 ఆప్షన్లు మారాయి. ఇందులో కొంతమంది కాలేజీలు మార్చుకుంటే, మరికొందరు బ్రాంచీలు మార్చుకున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 22లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. తొలిసారిగా ఎస్సీ కుల వర్గీకరణ ప్రకారం ఇంజనీరింగ్ సీట్లు కేటాయించారు.

**కంప్యూటర్ కోర్సులదే ఆధిపత్యం:** మొదటి విడతలో 77,561 సీట్లు భర్తీ అయితే, ఇందులో 57,042 సీట్లు కంప్యూటర్, ఇతర ఎమర్జింగ్ కోర్సుల్లోనే ఉన్నాయి. ఈ విభాగంలో 1,700 సీట్లు మాత్రమే మిగిలిపోయాయి. ప్రధాన ప్రాధాన్యత ఎమర్జింగ్, కంప్యూటర్ బ్రాంచీలే అయినా... ఈసారి కోర్ గ్రూపుల వైపు విద్యార్థులు ఎక్కువగా మొగ్గారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్‌లో 16,112 సీట్లు ఉంటే, 14,054 సీట్లు భర్తీ అయ్యాయి. సివిల్, మెకానికల్‌లో అన్నింటికన్నా తక్కువ సీట్లు భర్తీ అయ్యాయి. అయినప్పటికీ గతంతో పోలిస్తే కొంత మెరుగే కనిపించింది. గత ఏడాది ఈ బ్రాంచీల్లో 40 శాతం సీట్లు కూడా భర్తీ అవ్వలేదు.

ఈనాడు శనివారం జులై 19, 2025

# 77,561 మందికి బీటెక్ సీట్లు

- తొలి విడత కేటాయింపులో 16,793 మందికి నిరాశ
- 82 కళాశాలల్లో 100% నిండిన సీట్లు
- సీఎస్ఈ, ఐటీ సంబంధిత బ్రాంచీల్లో 97 శాతం భర్తీ

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ తొలి విడత కౌన్సెలింగ్‌లో 93.38 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. కన్వీనర్ కోటా కింద ఈడబ్ల్యూఎస్ సీట్లతో కలుపుకొని 83,054 సీట్లు అందుబాటులో ఉండగా... 94,354 మంది వెబ్ఆప్షన్లు ఇచ్చి పోటీపడ్డారు. వారిలో 77,561 మంది బీటెక్ సీట్లు సాధించారు. తొలి విడత సీట్లను శుక్రవారం సాయంత్రం కేటాయించారు. సీఎస్ఈ, సంబంధిత 17 బ్రాంచీల్లో 58,742 సీట్లుండగా.. వాటిలో కేవలం 1,700 (2.89 శాతం) మాత్రమే మిగిలాయి. మాక్ సీట్ల కేటాయింపునకు, తొలి విడతకు ఏకంగా 36,544 మందికి కళాశాలలు, బ్రాంచీలు మారాయని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి తెలిపారు.

## విద్యార్థులు చేయాల్సిందిదీ...

సీట్లు పొందిన వారు ఎలాట్‌మెంట్ లెటర్‌ను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ నెల 22వ తేదీలోపు ట్యూషన్ ఫీజును ...మిగతా 8లో

# 77,561 మందికి బీటెక్ సీట్లు

(మొదటి పేజీ తరువాయి)

వెబ్‌సైట్ ద్వారా చెల్లించాలి. సొంత ఖాతా నుంచి చెల్లించడం మంచిది. ఫీజు చెల్లించిన తర్వాత వెబ్‌సైట్ నుంచే ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. అలా చేయని పక్షంలో సీట్లు రద్దవుతాయన్న విషయాన్ని గమనించాలని ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. రెండో విడత సీట్లు కేటాయించిన తర్వాత జులై 31 నుంచి ఆగస్టు 2వ తేదీ మధ్య మాత్రమే స్వయంగా అభ్యర్థులు కళాశాలల్లో రిపోర్ట్ చేయాలని ఆమె సూచించారు.

### సీట్ల భర్తీ వివరాలు ఇవీ...

| విద్యా సంస్థ | కళాశాలలు | సీట్లు | భర్తీ | మిగిలినవి | భర్తీ శాతం |
|---|---|---|---|---|---|
| ప్రభుత్వ | 1(కోస్గి) | 195 | 94 | 101 | 48.20 |
| వర్సిటీ | 20 | 6,108 | 5,151 | 57 | 84.30 |
| ప్రైవేట్ వర్సిటీ | 2 | 1,367 | 1,357 | 10 | 99.20 |
| ప్రైవేట్ కళాశాలలు | 149 | 75,384 | 70,959 | 4,425 | 94.10 |

◆ ప్రస్తుతం వచ్చిన కళాశాల, బ్రాంచిపై సంతృప్తి లేకుంటే రెండో విడత కౌన్సెలింగ్‌లో మెరుగైన కళాశాల, బ్రాంచి కోసం వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవాలి. రెండో విడత నాటికి మరో రెండు కళాశాలలు చేరతాయి. వాటితోపాటు మరికొన్ని వేల అదనపు సీట్లు పెరగొచ్చని భావిస్తున్నారు.

## ముఖ్యాంశాలివీ..

◆ తగినన్ని ఐచ్ఛికాలు ఇచ్చుకోనందున 16,793 మందికి సీట్లు దక్కలేదు. మరోవైపు తొలి విడత తర్వాత 5,493 సీట్లు మిగిలిపోయాయి.

◆ మొత్తం 77,561 సీట్లు నిండగా.. వాటిలో 35,637 సీట్లు(45.90 శాతం) అమ్మాయిలకు దక్కాయి. ఐఐటీల్లో అది 20 శాతంలోపే ఉంటోంది.

◆ ఓసీలకు 15,470, బీసీలకు 41,087, ఎస్సీలకు 13,083, ఎస్టీలకు 7,921 సీట్లు దక్కాయి.

◆ సివిల్, మెకానికల్ సంబంధిత 10 బ్రాంచీల్లో 7,100 సీట్లకు 5,632 (79.32 శాతం) మాత్రమే భర్తీ అయ్యాయి.

◆ 6 వర్సిటీలు, 76 కళాశాలలు.. మొత్తం 82 విద్యా సంస్థల్లో 100 శాతం సీట్లు భర్తీ అయ్యాయి.

◆ ఈడబ్ల్యూఎస్ కోటా కింద 6,083 మందికి సీట్లు దక్కాయి.

◆ తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేశారు.

◆ రాష్ట్రంలో తొలిసారిగా గత ఏడాది ఏర్పాటు చేసిన కోస్గి ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలో సగం సీట్లు కూడా నిండలేదు.

### ముఖ్యమైన బ్రాంచీల వారీగా సీట్లు...భర్తీ వివరాలు...

| బ్రాంచీ | మొత్తం సీట్లు | సీట్లు భర్తీ | శాతం |
|---|---|---|---|
| సీఎస్ఈ | 28,246 | 27,657 | 97.91 |
| ఐటీ | 3,960 | 3,849 | 97.20 |
| సీఎస్ఈ(ఏఐ-ఎంఎల్) | 13,540 | 13,093 | 96.70 |
| సీఎస్ఈ(డేటా సైన్స్) | 7,600 | 7,295 | 95.99 |
| సీఎస్ఈ(సైబర్ సెక్యూరిటీ) | 1,560 | 1,528 | 97.95 |
| ఏఐ అండ్ డేటా సైన్స్ | 1,301 | 1,276 | 98.08 |
| ఏఐ అండ్ ఎంఎల్ | 913 | 880 | 96.39 |
| ఈసీఈ | 10,967 | 10,099 | 92.09 |
| ఈఈఈ | 4,695 | 3,519 | 74.95 |
| సివిల్ | 3,376 | 2,756 | 81.64 |
| మెకానికల్ | 3,230 | 2,401 | 74.33 |

మన తెలంగాణ
శనివారం 19, జులై 2025

# 77,561 సీట్ల భర్తీ

- ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి
- మొదటివిడతలో 93.3శాతం సీట్ల భర్తీ
- తొలిసారి ఎస్‌సి కేటగిరీల వారీగా సీట్ల కేటాయింపు
- సీట్లు పొందిన వారిలో అబ్బాయిలే అధికం
- 76 కాలేజీలు, 6 యూనివర్శిటీల్లో 100%సీట్ల భర్తీ
- ఆప్షన్లు ఇచ్చినా 16,793 మందికి లభించని సీట్లు



**మన తెలంగాణ/హైదరాబాద్ :** రాష్ట్రంలో ఇంజనీరింగ్ సీట్లు కేటాయింపు ప్రక్రియ పూర్తయ్యింది. మొదటి విడతలో 93.3 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. రాష్ట్రంలో కన్వీనర్ కోటా కింద 172 కాలేజీల్లో 83,054 సీట్లు అందుబాటులోకి ఉండగా, 77,561 సీట్ల కేటాయింపు జరిగింది. సీట్లు పొందిన వారిలో 41,924 మంది(54.1 శాతం)అబ్బాయిలు, 35,637 మంది(45.9శాతం) అమ్మాయిలు ఉన్నారు. తొలి విడత సీట్ల కేటాయింపు తర్వాత 5,493 ఇంజనీరింగ్ సీట్లు ఖాళీగా మిగిలాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 20 యూనివర్సిటీ కళాశాలల్లో 6,108 సీట్లు అందుబాటులో ఉండగా, 5,151 సీట్లు (84.3శాతం) తరువాయి 12లో

## సీట్ల భర్తీ

(మొదటిపేజీ తరువాయి)

కేటాయించారు. 957 సీట్లు ఖాళీగా మిగిలాయి. రెండు ప్రైవేట్ యూనివర్సిటీలలో 1,367 సీట్లు అందుబాటులో ఉండగా, 1,357 సీట్లు(99.2 శాతం) కేటాయించగా, 10 సీట్లు ఖాళీగా మిగిలాయి. 149 ప్రైవేట్ కళాశాలల్లో 75,384 సీట్లు అందుబాటులో ఉండగా, మొదటి విడతలో 70,959 సీట్లు కేటాయించారు. ప్రైవేట్ కాలేజీల్లో 4,425 సీట్లు ఖాళీగా మిగిలాయి. తొలివిడత కౌన్సెలింగ్‌లో 16,793 మంది విద్యార్థులు ఆప్షన్లు ఇచ్చినప్పటికీ పరిమితంగా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవడం, సీట్ల లభ్యత, రిజర్వేషన్లు తదితర కారణాల వల్ల వారికి ఏ కాలేజీలోనూ సీట్లు లభించలేదు. మొదటి విడత కౌన్సెలింగ్ ద్వారా మిగిలిపోయిన సీట్లను రెండో విడత కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. ఎప్‌సెట్ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో తొలిసారి ఎస్‌సి(షెడ్యూల్ కులాలు)లలో సబ్ కేటగిరీల వారీగా సీట్లు కేటాయించారు. ఎస్‌సి వర్గీకరణ అమలయ్యేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో అందుకు అనుగుణంగా ఇంజనీరింగ్ సీట్లు కేటాయించారు. రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకు అమలు చేస్తున్న ఇడబ్ల్యూఎస్ కోటా రిజర్వేషన్ కింద ఎప్‌సెట్ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో 6,083 సీట్లు కేటాయించారు. ఎప్‌సెట్ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ఈసారి మొత్తం 59,31,279 వెబ్ ఆప్షన్లు నమోదయ్యాయి. ఏటా సుమారు 40 నుంచి 50 లక్షల వరకు వెబ్ ఆప్షన్లు నమోదవుతుండగా, ఈ సారి మాత్రం దాదాపు 59 లక్షలకుపైగా ఆప్షన్లు నమోదయ్యాయి. మొత్తం 82 ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో 100 శాతం సీట్లు భర్తీ కాగా, అందులో ఆరు యూనివర్సిటీలు, 76 ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. మొదటి విడత ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపులో కంప్యూటర్ సైన్స్, ఐటి అనుబంధ బ్రాంచీలకే విద్యార్థులు అత్యధికంగా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు.

### 22 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి..

కన్వీనర్ కోటాలో సీట్లు పొందిన అభ్యర్థులు తప్పనిసరిగా ఈనెల 22వ తేదీలోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. అలా చేయని విద్యార్థుల సీటు కేటాయింపు రద్దువుతుంది. తర్వాత విడత కౌన్సిలింగ్‌లో ఆ సీటు ఖాళీగా ఉన్నట్లుగా పరిగణిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులు రెండో విడత కౌన్సెలింగ్ తర్వాత ఈ నెల 31 నుంచి ఆగస్టు 2 వరకు ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాలి. అదే సమయంలో విద్యార్థుల సర్టిఫికెట్లు జిరాక్స్ సెట్‌తో పాటు ఒరిజినల్ టిసిని కాలేజీలో అందజేయాల్సి ఉంటుంది.

### మాక్ కౌన్సెలింగ్‌తో పెరిగిన అవగాహన

ఎప్‌సెట్ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో భాగంగా సీట్ల భర్తీ ప్రక్రియపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఈసారి జెఇఇ అడ్వాన్స్‌డ్ తరహాలో నిర్వహించిన మాక్ కౌన్సెలింగ్ సత్ఫలితానిచ్చింది. కళాశాల, బ్రాంచీ ఎంపిక పరిమితంగా వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్న విద్యార్థులు మాక్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపుతో తమ ర్యాంకుకు ఏ కాలేజీలో, ఏ బ్రాంచీలో సీటు వస్తుందో అన్న అంశంపై అవగాహన పెరిగింది. దాంతో విద్యార్థులు తమ ర్యాంకుకు అనుగుణంగా తమకు ఏ కాలేజీలో, ఏ బ్రాంచీలో సీటు వస్తుందో అని ముందుగానే ఒక అంచనాకు వచ్చారు. మాక్ సీట్ల కేటాయింపు తర్వాత 36,544 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు.

## ఈసారి నీట్ ర్యాంకు పెరిగినా

# సీటు గ్యారెంటీ..!

- ప్రారంభమైన ఎంబీబీఎస్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ
- ఏ ర్యాంకుకు కన్వీనర్ కోటాలో సీటు వస్తుందని విద్యార్థులలో ఉత్కంఠ
- గతేడాది 3.31 లక్షల ర్యాంకుకూ కన్వీనర్ సీటు
- జనరల్‌లో 2.12 లక్షల ర్యాంకుకు సీటు



హైదరాబాద్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యవిద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రవేశాల ప్రక్రియ ఈనెల 16 నుంచి ప్రారంభమైంది. ఈనెల 25తో ముగియనుంది. ఈ ఏడాది నీట్ పరీక్షా పత్రం చాలా కఠినంగా రావడంతో అభ్యర్థులకు మార్కులు తగ్గాయి. తెలంగాణ నుంచి ఈ ఏడాది 72,094 మంది దరఖాస్తు చేసుకోగా, 41,584 మంది ఉత్తీర్ణత సాధించారు. గతేడాదితో పోల్చితే ఈ సారి రాష్ట్రం నుంచి నీట్ రాసే వారి సంఖ్య 8 వేలు తగ్గింది. అయినా కూడా సీటు కోసం పోటీ పడే వారి సంఖ్య భారీగానే ఉంది. సగటున ఒక్కో సీటుకు ఐదుగురు పోటీ పడుతున్నారు. కాళోజీ యూనివర్సిటీ లెక్కల ప్రకారం రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటులో కలిపి మొత్తం 5,500 వరకు కన్వీనర్ కోటా సీట్లున్నాయి. ప్రభుత్వ కాలేజీల్లో కన్వీనర్ కోటా కింద సీటు వస్తే రూ.10 వేలు, ప్రైవేటులో అయితే రూ.60 వేలు వార్షిక ఫీజు చెల్లించాల్సి వుంటుంది. అందుకే ఈ కోటాలో సీటు తెచ్చుకునేందుకు అంతా యత్నిస్తారు. అయితే ఎంత ర్యాంకు వస్తే.. కన్వీనర్ కోటాలో సీటు దక్కుతుందనే అనే విషయంపై విద్యార్థులు ఆరా తీస్తున్నారు. గతేడాది ఎంత స్థాయి ర్యాంకుకు కన్వీనర్ కోటాలో సీటు వచ్చిందనే విషయంలో ఇంటర్నెట్‌లో వెతుకుతున్నారు. ఈ ఏడాది ర్యాంకు పెరిగినా.. కన్వీనర్ కోటాలో సీటు దక్కే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

### గతేడాది 3.31 లక్షల ర్యాంకుకు సీటు..

ప్రభుత్వ వైద్య కళాశాల్లో ఉన్న 4,090 సీట్లలో 15 శాతం అఖిల భారత కోటాకు వెళ్తాయి. మిగిలిన 3,476 సీట్లతో పాటు ప్రైవేటు వైద్య కళాశాల్లో 50 శాతం కూడా కన్వీనర్ కోటా కిందకే వస్తాయి. అలాగే రాష్ట్రంలో వైద్య విద్య ప్రవేశాల్లో ఎస్సీలకు 15 శాతం సీట్లు, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 29 శాతం దక్కనున్నాయి. కాగా గతేడాది ఆలిండియా జనరల్ కేటగిరిలో 2.12 లక్షల ర్యాంకు వచ్చిన ఓ విద్యార్థికి కన్వీనర్ కోటాలో సీటు రావడం విశేషం. అలాగే అమ్మాయిల్లో 1.98 లక్షల ర్యాంకు వారికి కూడా కన్వీనర్ కోటాలో సీటు దక్కింది. కాగా బీసీ ఏలో అమ్మాయిల కేటగిరిలో 3.31 లక్షల ర్యాంకుకు కన్వీనర్ కోటాలో సీటు దక్కింది.

**2024-25లో ఎంబీబీఎస్ సీట్లు దక్కిన చివరి ర్యాంకులు.. కేటగిరీల వారీగా ఇలా...**

| కేటగిరి | మేల్ | ఫీమేల్ |
|---|---|---|
| జనరల్ కేటగిరి | 2,12,617 | 1,98,126 |
| ఈడబ్ల్యుఎస్ | 1,80,510 | 1,73,724 |
| బీసీ-ఏ | 3,36,989 | 3,31,596 |
| బీసీ-బీ | 2,29,597 | 2,36,008 |
| బీసీ-సీ | 3,15,341 | 3,09,851 |
| బీసీ-డీ | 2,14,648 | 2,11,904 |
| బీసీ-ఈ | 2,23,906 | 2,29,718 |
| మైనార్టీ | 2,29,439 | 2,23,599 |
| ఎస్సీ | 3,11,648 | 3,11,126 |
| ఎస్టీ | 2,93,753 | 2,93,873 |

### సర్కారీలో 4,090 ఎంబీబీఎస్ సీట్లు

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల సంఖ్య 34కు చేరుకుంది. ఇందులో 4,090 ఎంబీబీఎస్ సీట్లున్నాయి. అలాగే ఏయిమ్స్ బీబీనగర్‌లో 100, ఈఎస్ఐ సనత్‌నగర్‌లో 150 సీట్లున్నాయి. ఇక ప్రైవేటులో 30 కాలేజీలుండగా... అందులో 4,600 సీట్లున్నాయి. ఇందులో కొన్ని కాలేజీలు గతేడాది డీమ్డ్ యూనివర్సిటీ హోదా పొందాయి. దాంతో ఈ కాలేజీల్లో ఉన్న సుమారు 300 సీట్లు రాష్ట్ర పరిధిలోకి రావు. అలాగే ఈ ఏడాది వరంగల్‌లోని ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజీ గుర్తింపును జాతీయ వైద్య కమిషన్ రద్దు చేయడంతో ఆ కాలేజీలో ఉన్న 150 సీట్లలో ప్రవేశాలకు అవకాశం లేకుండా పోయింది.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • శనివారం 19 జూలై 2025

# ఎప్ సెట్ మొదటివిడతలో 93% సీట్ల భర్తీ

## సీఎస్ఈలో 97%, ఈసీఈలో 92% పూర్తి.. కోర్ ఇంజనీరింగ్ కోర్సులకు పెరిగిన డిమాండ్

- సివిల్‌లో 80% దాటిన అడ్మిషన్లు
- మొత్తం 77,561 మందికి ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు
- కేటాయింపుల్లో అబ్బాయిలు 54%, అమ్మాయిలు 46%
- 16,793 మందికి దక్కని సీట్లు
- ఇంజనీరింగ్ మొదటివిడత సీట్ల కేటాయింపు పూర్తి

### ఏ కోర్సులో ఎన్ని సీట్లు..?

| కోర్సు | మొత్తం | సీట్లు | భర్తీ (%) |
|---|---|---|---|
| సీఎస్ఈ | 28,246 | 27,657 | 97.91 |
| సీఎస్ఈ ఏఐ-ఎంఎల్ | 13,540 | 13,093 | 96.70 |
| సీఎస్ఈ డాటాసైన్స్ | 7,600 | 7,295 | 95.99 |
| సీఎస్ఈ ఐటీ | 3,960 | 3,849 | 97.20 |
| సీఎస్ఈ ఏఐ-డాటా సైన్స్ | 1,301 | 1,276 | 98.08 |
| ఈసీఈ | 10,967 | 10,099 | 92.09 |
| ఈఈఈ | 4,695 | 3,519 | 74.95 |
| సివిల్ ఇంజనీరింగ్ | 3,376 | 2,756 | 81.64 |
| మెకానికల్ ఇంజనీరింగ్ | 3,230 | 2,401 | 74.33 |
| మొత్తం | 83,054 | 77,561 | 93.39 |

హైదరాబాద్, జూలై 18(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన ఎప్‌సెట్ మొదటివిడత సీట్ల కేటాయింపు ప్రక్రియ ముగిసింది. కౌన్సెలింగ్‌కు సంబంధించి సీట్ల కేటాయింపును సాంకేతిక విద్యాశాఖ శుక్రవారం ప్రకటించింది. కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేసే కన్వీనర్ కోటాలో మొత్తం 83,054 సీట్లుండగా.. మొదటివిడతలో మొత్తం 77,561 సీట్లు భర్తీ అయ్యాయి. మొత్తం సీట్లలో ఇది 93.3%. ఇంకా 5,493 సీట్లు మిగిలిఉన్నాయి. ఉన్నత వర్గాల్లోని పేదలకు ఉద్దేశించిన ఈడబ్ల్యుఎస్ కోటాలో 6,083 మంది సీట్లు సాధించారు. మొత్తం సీట్లు పొందినవారిలో 41,924(54.1%) మంది అబ్బాయిలు కాగా, 35,637(45.9%) మంది అమ్మాయిలున్నారు. 12న ప్రకటించిన మాక్ సీట్ అలాట్‌మెంట్‌లో 77,154 మందిసీటు సాధించారు. మార్పులు చేర్పులకు 2 రోజులు అవకాశమివ్వగా.. వీరిలో 36,544 (47.36%) మంది ఇతర కాలేజీలు, బ్రాంచ్‌లను మార్చుకున్నారు. విద్యార్థులు 22లోపు ట్యూషన్ ఫీజు చెల్లించాలని, లేనిపక్షంలో సీటు రద్దుచేస్తామని ఎప్‌సెట్ కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన పేర్కొన్నారు. మొదటి విడతలో సీటు సాధించి, ట్యూషన్ ఫీజు చెల్లించకుండా రెండో విడతలో పాల్గొంటే మొదటి విడత సీటు రద్దవుతుందన్నారు.

### సీఎస్ఈకి సమానంగా కోర్

ఈసారి కోర్ ఇంజనీరింగ్ కోర్సుల సీట్లు ఎక్కువగా భర్తీ అయ్యాయి. కోర్ బ్రాంచ్‌లు-- ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటం, భవిష్యత్తుల్లోనూ భారీ డిమాండ్ ఏర్పడుతుందని తెలంగాణ ఉన్నత విద్యామండలి విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించిది. ఈ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలకు ప్రత్యేకంగా సంబంధిత కంపెనీలతో ఉన్నత విద్యామండలి ఒప్పందాలు కుదుర్చుకుంది. దీంతో ఈసారి సీఎస్ఈతో సమానంగా ఈసీఈలో సీట్లు భర్తీ అయ్యాయి. సీఎస్ఈలోని మొత్తం 17 బ్రాంచ్‌లలో 58,742 సీట్లుండగా.. 57,042(97.11%) భర్తీ అయ్యాయి. ఈ విభాగంలో 1,700 సీట్లు మాత్రమే మిగిలాయి. అయితే ఈసారి ఈసీఈలో మొదటివిడతలోనే 90 శాతానికి పైగా సీట్లు భర్తీ అయ్యాయి. ఈ విభాగంలో మొత్తం 10,967 సీట్లుండగా.. 10,099(92.09%) పూర్తయ్యాయి. ట్రిపుల్-ఈలో 4,695 సీట్లలో 3,519(74.95%), మెకానికల్‌లో 3,230లో 2,401 (74.33%) భర్తీ అయ్యాయి. కొన్నేళ్లుగా సివిల్ ఇంజనీరింగ్‌కు డిమాండ్ తగ్గుతూ వస్తోంది. గత ఏడాది 63.36% సీట్లు మాత్రమే భర్తీ కాగా.. ఈసారి మొదటి విడతలోనే 80% సీట్ల కేటాయింపులు జరగడం గమనార్హం..! సివిల్‌లో మొత్తం 3,376 సీట్లుండగా.. 2,756(81.64%) భర్తీ అయ్యాయి.

### ప్రైవేటు కాలేజీల్లో 94%, వర్సిటీల్లో 84% భర్తీ

ఈసారి మొదటివిడతలో ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొత్తం 75,384 సీట్లలో 70,959 (94.1%) భర్తీ అయ్యాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీల్లోని 20 కాలేజీల్లో 6,108 సీట్లు ఉండగా 5,151(84.3%) భర్తీ అయ్యాయి. రెండు ప్రైవేటు యునివర్సిటీల్లో 1,367 సీట్లలో 1,357(99.2%), రాష్ట్రంలో ఉస్మానియాలోని ఏకైక ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో మొత్తం 195 సీట్లలో 94(48.4%) భర్తీ అయ్యాయి.

### జేఎన్‌టీయూ కాలేజీనే కింగ్?


ప్రొఫెసర్ వి.కామాక్షి ప్రసాద్

హైదరాబాద్ సిటీ, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ విద్యలో జేఎన్‌టీయూనే రారాజు అన్న విషయం మరోసారి రుజువైంది. ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లో తొలివిడత సీట్ల కేటాయింపులో.. టాప్ ర్యాంకర్లలో అత్యధికులు జేఎన్‌టీయూ కాలేజీనే ఎంచుకున్నారు. టాప్-100 ర్యాంకర్లలో ముగ్గురు, టాప్-వెయ్యి ర్యాంకర్లలో 64 మంది క్యాంపస్ కాలేజీల్లోని వివిధ ఇంజనీరింగ్ కోర్సులను ఎంచుకున్నారు. క్యాంపస్ కాలేజీలోని 11 ఇంజనీరింగ్ బ్రాంచ్‌లలో 618 సీట్లుండగా, అన్నీ భర్తీ అయిపోవడం విశేషం..! ఈ కాలేజీలో అనుభవజ్ఞులైన ఆచార్యులు, మెరుగైన వసతి, రూ.50 లక్షల నుంచి రూ.60 లక్షల వార్షిక ప్యాకేజీతో క్యాంపస్ ఇంటర్వ్యూలు లభించడం వంటి అంశాలు టాపర్లను జేఎన్‌టీయూవైపు ఆకట్టుకుంటున్నాయి. ఈ కాలేజీలో హైఎండ్ ప్లేస్‌మెంట్‌కు ఢోకా లేదని కంప్యూటర్ సైన్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ వి.కామాక్షి ప్రసాద్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.